
కథ

అతను కిటికీ తలుపులు తెరచి బయటకు చూశాడు. వర్షం జోరుగా కురుస్తూంది. ఆకాశంలో మెరుపులు మెరుస్తున్నాయి. వాటితో పాటు ఉరుములు... వీధి దీపాలు లేనందువల్ల చుట్టూ చీకటిగా ఉంది, అప్పుడప్పుడు మెరుస్తున్న మెరుపుల వెలుగులు తప్ప.

అతను కిటికీ తలుపు మూసి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. టీపాయ్ మీదున్న రిమోట్ అందుకుని టీవీ ఆన్ చేశాడు. ఏదో సినిమా వస్తూంది. అతను ఛానల్ మారుస్తూ పోయాడు. ఓ న్యూస్ ఛానల్ తగిలింది. వాల్యూమ్ కాస్త పెంచి, రిమోట్ టీపాయ్ మీద పెట్టి టీవీ చూడసాగాడు. ఇంతలో ఆ ఛానల్‌లో ప్రసారమవుతున్న ఓ వార్త అతన్ని ఆసక్తి పరచింది.





# అతడు-ఆమె

సి.ఎస్.చంద్రశేఖర్

"రాయలసీమలో గత ఆరునెలలుగా హత్యలు చేస్తూ ప్రజల్లో భయందోళనలు రేపుతున్న సైకోకిల్లర్ ప్రస్తుతం తిరుపతి పట్టణానికి దగ్గరలోనే ఉన్నట్టు పోలీసులు భావిస్తున్నారు. నిన్న రాత్రి రేణిగుంట సమీపంలో ఓ పాడుబడిన ఇంటివద్ద ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. సైకోకిల్లర్ చేసిన హత్యల ఫక్కీలోనే ఈ హత్య కూడా జరిగిందని, అందువల్ల యీ హత్య కూడా సైకోకిల్లర్ చేసిన హత్యగానే తాము అనుమానిస్తున్నామని వారు చెప్పారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పట్టణ శివార్లలో నివసించేవారు, ఒంటరిగా నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంతవరకూ అపరిచితులను ఇంట్లోకి రానివ్వరాదని, రాత్రుల్లో ఒంటరిగా బయట తిరగవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇంతకూ ఆ సైకోకిల్లర్ పురుషుడా లేక స్త్రీయా అన్న ప్రశ్నకు మాత్రం వాళ్ళు జబాబు చెప్పలేకపోయారు"

అతను టీవీ ఆఫ్ చేసి, లేచి మెయిన్ డోర్ దగ్గరకు వెళ్ళి తలుపు గొళ్ళెం ఓసారి పరిశీలించి, తర్వాత లోపలికి నడవబోయాడు.

అప్పుడు వినిపించింది... శబ్దం.



ఎవరో తలుపు తడుతున్న శబ్దం...

అతను ఉలిక్కిపడి తలుపువైపు చూశాడు. పది క్షణాల నిశ్శబ్దం తర్వాత మళ్ళీ ఆ శబ్దం వినిపించింది. అతను తలుపు దగ్గరికి వెళ్ళి నిలబడ్డాడు.

ఈసారి మరింత గట్టిగా, విరామం లేకుండా వినిపించసాగింది శబ్దం. అతను అక్కడ్నుంచి కదల్లేదు.

''హలో. ఎవరండీ లోపల? వర్షానికి తడిసిపోతున్నాను. కాస్త తలుపు తెరవరూ?'' ఓ స్త్రీ కంఠం వినిపించిందీసారి.

అతను కిటికీ తలుపు తెరచి చూశాడు. మెరుపు వెలుగులో భుజాన ఎయిర్‌బ్యాగ్‌తో కనిపించింది ఆమె.

''ఎవరండీ మీరు?'' కిటికీలోంచే అడిగాడతను.

మాది కాళహస్తండీ. బస్సు బ్రేక్‌డౌన్ అయితే దిగేశాను. ఇక్కడే ఎక్కడో మా స్నేహితురాలి ఇల్లుంది. ఇల్లు కనుక్కోగలననే ధైర్యంతో వచ్చాను. కాని వర్షం వల్ల, చీకటి వల్ల కనుక్కోలేకపోయాను. ప్లీజ్...నన్ను లోపలికి రానివ్వండి''

అతను కొంతసేపు ఆలోచించి తర్వాత తలుపు తెరిచాడు. ఆమె లోపలికి రాగానే తలుపు గడియ పెట్టి ఆమెను పరిశీలనగా చూశాడు.

'ఆమె వయసు ముప్పై ఏళ్ళుండొచ్చు. మేని రంగు చామన ఛాయ కంటే కాస్త తక్కువే అనిపించింది. చాలా సాధారణంగా ఉంది ఆమె. చురుకైన కళ్ళు, అందమైన పలువరస ఆమె ముఖాన్ని కాస్త రక్షించాయి' అనుకున్నాడు. ఆమె ముఖంలో సౌమ్యత కాని, అమాయకత్వం కాని కనిపించలేదు అతనికి. కాస్త కాఠిన్యం మాత్రం కనిపించింది.

ఆమె అతని వైపు కృతజ్ఞతగా చూసి ''చాలా థాంక్సండీ'' అంది.

ఆమె పూర్తిగా తడిసిపోయి ఉంది. ఆమె దుస్తుల నుంచి నీరు కారి నేల మీద పరచుకుంటూండటం చూసి ''టవల్ ఇవ్వనా?'' అని అడిగాడు.

''వద్దు. బ్యాగ్‌లో ఉంది. బాత్‌రూమ్ ఎక్కడుందో చెబితే వెళ్ళి డ్రెస్ మార్చుకుంటాను''

అతను ''అటువైపు ఉంది... వెళ్ళండి'' అన్నాడు చేయి చూపిస్తూ.

''మీ ఆవిడ నిద్రపోతున్నారా?''

''లేదు. పుట్టింటికెళ్ళింది'' అంటూ ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె ముఖంలో ఏ భావమూ అతనికి కనిపించలేదు. ఆమె మౌనంగా బ్యాగు చేతిలోకి తీసుకుంది.

''ఆ బ్యాగు యిక్కడే ఉంచండి'' అన్నాడు కంగారుగా.

ఎందుకన్నట్టు ఆశ్చర్యంగా చూసింది.

''నేను ఓసారి చెక్ చెయ్యాలి''

''ఎందుకు?'' మరింత ఆశ్చర్యపోతూ అడిగింది.

''అందులో మారణాయుధాలు లేవని నేను కన్‌ఫర్మ్ చేసుకోవాలి''

ఆమె ఓ క్షణం ఉలిక్కిపడింది. వెంటనే తేరుకుని ''అవి నా వద్ద ఉంటాయని ఎందుకనుకుంటున్నారు? నేను వచ్చినప్పటి నుంచీ మీ కళ్ళలో ఏదో భయం కనిపిస్తుంది నాకు. చెప్పండి. ఎందుకలా బయపడుతున్నారు?'' అని అడిగింది.

అతను మొదట తటపటాయించినా, తర్వాత తను టీవీలో విన్న వార్త గురించి చెప్పాడు.

ఆమె అతని వైపు జాలిగా చూసి ''ఇలాంటి సమయంలో భయపడకూడదండీ. థ్రిల్ అనుభవించాలి. హైవే ప్రక్కన కాలనీ... విసిరేసినట్లున్న ఇళ్ళు... మొరాయించిన స్ట్రీట్ లైట్లు... విడువకుండా పడుతున్న వాన... హోరుగాలి... పుట్టింటికెళ్ళిన భార్య...టీవీలో సైకోకిల్లర్ గురించి హెచ్చరిక... ఇంట్లో ఎదురుగా ఓ అపరిచితురాలు... వావ్! భలే థ్రిలింగ్‌గా ఉంది కదూ'' అంది పకపకా నవ్వుతూ.

తర్వాత ''భయపడకండి. నా బ్యాగులో కత్తులు, గొడ్డళ్ళు కాదు కదా కనీసం బ్లేడు, కత్తెరలు కూడా లేవు'' అంది.

''ఆ విషయం నేను కన్‌ఫర్మ్ చేసుకోవాలి'' అంటూ ఆమె చేతి నుంచి బ్యాగు తీసుకున్నాడు.

ఆమె ఆత్రంగా బ్యాగును లాక్కుని ''ఆడవాళ్ళ బ్యాగుల్లో మగవాళ్ళు చూడకూడనివి కొన్ని ఉంటాయి. మీరు వాటిని నా ముందే చూస్తే నాకు యిబ్బందిగా ఉంటుంది. మీరు ఓ క్షణం అటు తిరిగి నిలబడితే నాకు కావలసింది నేను తీసుకుని వెళ్ళిపోతాను. తర్వాత మీరు తీరిగ్గా బ్యాగ్ చెక్ చేసుకోండి'' అంది.

అతను కాస్త దూరంగా వెళ్ళి ఓ వైపు తిరిగి నిలబడ్డాడు. రెండు నిమిషాల తర్వాత ఆమె బాత్‌రూమ్ వైపు వెళుతూ ''ఇక మీరు పని కానిచ్చుకోండి'' అంది.

అలా వెళుతూ బ్యాగు నుంచి తీసిన 'ఓ వస్తువును'' ఆమె జాకెట్లో దాచుకోవడం అతనికి కనిపించలేదు.

***

పదినిమిషాల తర్వాత ఆమె హాల్లోకి వచ్చింది. అతను సోఫాలో కూర్చుని పేపరు చదువుతున్నాడు.

''బ్యాగ్ చెక్ చేశారా?'' అతని ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ అడిగింది.

లేదన్నట్టు తల అడ్డంగా ఊపాడు.

''ఏం?'' ఆశ్చర్యంగా అడిగింది.

అతను మాట్లాడలేదు.

''హమ్మయ్య. ఇంత సేపటికి నేను సైకోకిల్లర్‌కానని మీకు నమ్మకం కుదిరిందన్న మాట. మీరు 'ఎ ఫిల్మ్ బై అరవింద్' సినిమా చూశారా?''

చూశానన్నట్టు తలూపాడు.

''అందులో సైకోకిల్లర్ ఎలా ఉంటుంది? లావుగా, వికారంగా, భయంకరంగా... చూస్తేనే జడుసుకునేలా ఉంటుంది కదా. మీరు... నన్ను... యింత అందంగా నవ్వే అమ్మాయిని... సైకో అని ఎలా అనుకున్నారండీ బాబు?''


అతను ఆమెనే చూస్తున్నాడు. ఆమె తెల్లని రంగుపై నల్లటి పెద్దపెద్ద చుక్కలున్న నైటీ ధరించి ఉంది. తడి కురులను ఓ వైపు వంగి టవల్‌తో తుడుచుకుంటూంటే యింతకు ముందుకంటే కాస్త అందంగా కన్పించింది అతనికి.

ఏమిటి మాట్లాడరు?'' అతనివైపు కనుబొమ్మలెగరేస్తూ అంది.

''సైకోలోని ఆబ్‌నార్మాలిటీ శారీరకమైనది కాదు''

''అఫ్‌కోర్స్. ఆ విషయం నేనూ ఒప్పుకుంటాను. కాని నా ప్రవర్తనలో ఏమైనా అబ్ నార్మాలిటీ కనిపించిందా మీకు''

''సో ఫార్– నో. కాకపోతే వయసులో ఉన్న మీరు యిలా రాత్రిపూట ఒంటరిగా ఉన్న మగవాడి ఇంటికి వచ్చి అతనితో ఎటువంటి భయాలు, సందేహాలు లేకుండా మాట్లాడటం, మీరు వచ్చి యింత సేపైనా మీ స్నేహితురాలికి ఫోన్ చెయ్యకపోవడం



నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది''

''మీ ఇంటి ముందు నిలబడి ఉన్నప్పుడు లోపల ఎవరున్నారో, వారు ఎలాంటివారో అన్న సందేహం నాలో ఉండింది. మిమ్మల్ని చూశాక ఆ సందేహం పోయింది. అమాయకంగా... మీరు కోప గించుకోనంటే... భయస్తుడిలా... కన్పించారు మీరు. ఇక ఫోను విషయం... నేనెక్కడున్నానో నాకే తెలియలేదు. నా స్నేహితురాలికెలా చెప్పను? మిమ్మల్ని అడిగి తెలుసుకుని చెప్పినా యింత వానలో ఆమె రాలేదు. నేను తిరుపతి వస్తున్నట్టు తనతో చెప్పలేదు కాబట్టి ఫోన్ చెయ్యలేదు.

ఇక భయమంటారా? అర్ధరాత్రి అడవిలో ఒంట రిగా తిరగమన్నా భయం లేకుండా తిరుగుతాను. రాత్రిపూట తిరగడం నాకు క్రొత్త కాదు''

ఆ మాట వినగానే అతను భయంగా ఆమె వైపు చూశాడు. ఆమె అది గమనించినా గమనించనట్లు ఉండిపోయింది.

***

''ఈ చల్లని వాతావరణంలో కాఫీ త్రాగాలని ఉంది. ఇంట్లో పాలు ఉన్నాయా?'' అని ఆమె అతన్ని అడిగింది.

''ఉన్నట్లే గుర్తు. ఫ్రిజ్‌లో చూడండి'' పేపర్లోంచి తలెత్తకుండానే అన్నాడు.

ఆమె ఫ్రిజ్ తలుపు తెరచి ''య్యస్. ఫ్రిజ్ మే దూద్ హై'' అంటూ సన్నగా ఈల వేసింది.

తర్వాత కాఫీ తయారు చేసి, కప్పుల్లో పోసి, అత నికి ఓ కప్పు అందించి, తను ఓ కప్పు తీసుకుని కుర్చీలో కూర్చుంది.

అతను కాఫీ త్రాగకపోవడం గమనించి ''నేను కాఫీలో ఏం కలపలేదు. మీరు ధైర్యంగా త్రాగొచ్చు. పైగా సైకోకిల్లర్లు విషమిచ్చి చంపరనుకుంటాను'' అంది.

అతను కాఫీ సిప్ చేస్తూ ''నేను సైకో గురించి మీరనుకున్నంతగా భయపడటం లేదు. నా జాగ్ర త్తలో నేను ఉండాలనుకుంటున్నాను'' అన్నాడు సీరియస్‌గా ముఖం పెట్టి.

''సారీ. తమాషాకన్నాను. నేను స్వహతాగా వాగుడుకాయని. ఏ పరిస్థితిలో ఉన్నా వాగడం మానను. ''ఇంకో అరగంటలో చంపేస్తాను. నీ చివరి కోరిక కోరుకో'' అని ఎవరైనా నాతో అన్నార నుకోండి. ''ఆ అరగంటా నన్ను మాట్లాడనివ్వండి చాలు అంటాను'' అంది నవ్వుతూ.

కాఫీ త్రాగాక ''బాప్‌రే. పదకొండయ్యింది. నేనె క్కడ పడుకోను?'' అని అడిగింది.

''బెడ్‌రూమ్‌లో పడుకోండి''

''మీరు?''

''నేను యిక్కడే సోఫాలో పడుకుంటాను''

''నావల్ల మీకెందుకు యిబ్బంది? నేను యిక్కడ పడుకుంటాను. మీరు బెడ్‌రూమ్‌లో పడుకోండి''

''అతిథి దేవో భవ' అన్నారు. మీ కంఫర్టే మా ఆనందం''

''కొంపదీసి నేను గదిలోకెళ్ళాక బయట గడియ వేసి పోలీసులకు ఫోన్ చెయ్యరు కదా?''



# అజిత్ ఆధ్యాత్మిక గురువు రజనీ

తమిళ హీరో అజిత్ ఈ మధ్య ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతున్నాడు. అతనికి ఈ ఆధ్యాత్మిక మార్గంలో సహాయం చేస్తుందెవరో కాదు, సూపర్ స్టార్ రజనీ కాంత్. ఇటీవల రజనీ కాంత్ అజిత్‌కు 'ద ఆర్ట్ ఆఫ్ జాయ్‌ఫుల్ లివింగ్' అనే పుస్తకం బహూకరించాడట. ఆ పుస్తకాన్ని అజిత్‌పై చాలా ప్రభావం చూపించిందట. ఎలాంటి సమస్యలైనా నిశ్శబ్దంగా ఎదుర్కొనే శక్తినిచ్చిందట. ఈ సంగతి ఇటీవల ఓ విలేఖర్ల సమావేశంలో అజిత్ చెప్పాడు. ఇదే కాదు, రజనీ కాంత్ ఇది వరకూ కూడా అజిత్‌కు మరో రెండు ఆధ్యాత్మికత ప్రధానమైన పుస్తకాలు బహూకరించాడట. అంతేకాదు, వీళ్ళిద్దరూ ఎప్పుడూ కలిసినా తాత్విక, ఆధ్యాత్మిక సంబంధమైన విషయాలే చర్చకు వస్తాయట. మొత్తానికి రజనీ ఒక సూపర్‌స్టారే కాక, ఆధ్యాత్మిక గురువు కూడా నన్నమాట!

అతను నవ్వుతూ ''అలా ఎందుకు చేస్తాను?'' అన్నాడు.

''లక్ష రూపాయల బహుమతి కోసం''

''బహుమతి ఏమిటి?''

''సైకోకిల్లర్‌ని ప్రాణాలతో పట్టిచ్చినా, ప్రాణం తీసి తెలిపినా లక్షరూపాయలు బహుమతిగా యిస్తుంది ప్రభుత్వం''

''ఆ విషయం మికెలా తెలుసు?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''ఈరోజు నేను టీవీ చూడలేదు గాని రోజూ చూస్తూంటాను. న్యూస్ పేపర్లు చదువు తుంటాను''

''అయితే ఆ సైకో మీరే కావాలని దేవుణ్ణి ప్రార్థిస్తా ను...లక్షరూపాయల కోసం'' అన్నాడు నవ్వుతూ.

తర్వాత ''మీకటువంటి అనుమానముంటే గది తలుపులు తెరమకునే పడుకోండి'' అన్నాడు.

''అనుమానం కాదు గాని తలుపులు తెరచుకుని పడుకోవడం నాకలవాటు. మీకు అభ్యంతరం లేకుంటే అలాగే పడుకుంటాను''

''నాకు ఎలాంటి అభ్యంతరం లేదు''

ఇంతలో ఫోను మ్రోగింది. ఆమె అతనివైపు చూసింది. అతను ఫోను వైపే చూస్తున్నాడు.

ఫోను మ్రోగడం ఆగిపోయింది.

''ఫోను తియ్యలేదేం? మీ ఆవిడ చేశారేమో పాపం''

''అందుకే తియ్యలేదు. ఫోన్ తీస్తే ఏం చేస్తున్నా రని అడుగుతుంది. టీవీ చూస్తున్నానని అబద్ధం చెప్పాలి. అది నాకిష్టం ఉండదు. లేదా మీతో మాట్లా డుతున్నానని చెప్పాలి. అది ఆమెకు యిష్టం ఉండదు''

ఆమె అర్థమైనట్లు నవ్వింది. తర్వాత ''ఫ్రిజ్‌పై నున్న ఫోటోఫ్రేమ్‌లోని వ్యక్తి మీ ఆవిడేనా?'' అని అడిగింది. అవునన్నట్టు తలూపాడు.

''ఆవిడ చాలా అందంగా ఉన్నారు'' అంది.

అతను ఏదో చెప్పబోయేంతలో మళ్ళీ ఫోన్ మ్రోగింది. అతను లేచివెళ్ళి రిసీవర్ అందు కున్నాడు.

''హలో. ఆ చెప్పు కేశవ్... అలాగా... మా ఇంటి వైపా?... ఆర్ యు ష్యూర్... అలాగే... జాగ్రత్తగానే ఉంటాను... విజయ ఊర్లోలేదు... అలాగే... గుడ్‌నైట్''

అతని ముఖంలో భయం చూసి ''ఏమైంది? ఎవరు ఫోన్ చేశారు?'' అని ఆతృతగా అడిగింది.

''మా ఫ్రెండ్ ఫోన్ చేశాడు. సైకోకిల్లర్ గంటక్రి తమే మా కాలనీలో ప్రవేశించడం అతను చూశాడట. ఆమె చేతిలో ఐరన్ రాడ్ పట్టుకుని వానలో తడుస్తూ మా ఇంటివైపుగా నడచివెళ్ళడం కనిపించిందట''

''ఆమె'' అంటున్నారు. ఆ సైకోకిల్లర్ లేడీయని కన్‌ఫర్మ్ అయినట్లా?'' అవునన్నట్టు తలూపాడు.

''మరి అతను పోలీసులకు ఫోన్ చెయ్యలేదా?''

''చేశాడట. చాలా మంది పోలీసులు సి.ఎమ్. విజిట్ సందర్భంగా బందోబస్తుకోసం'' మదనపల్లె వెళ్లారట. స్టేషన్‌లో ఉన్నవాళ్ళనే పంపిస్తానని అన్నాడట ఎస్.ఐ''

''అయ్యో. పోలీసులు ఆమెను పట్టుకుంటారో ఏమో. నాకు ఆమెను చూడాలని ఆశగా ఉంది''

''నాకు బ్రతకాలని ఆశగా ఉంది'' కాస్త కటువుగా అన్నాడు.

''లక్షణంగా బతుకుతారు. నేను యిక్కడ ఉన్నంతసేపూ ఆ సైకోకిల్లర్ మీ ఇంట్లో అడుగుపెట్టలేదు''

''అదెలా?'' ఆమె వైపు అనుమానంగా చూస్తూ అడిగాడు.

''అదెలాగో రేపు ఉదయం చెబుతాను. మీరు నిశ్చింతగా నిద్రపోండి. గుడ్‌నైట్'' అంటూ బెడ్ రూమ్ వైపు నడిచింది.

''గుడ్‌నైట్'' అన్నాడు ఆమె వెళ్తున్నవైపే అయోమయంగా చూస్తూ.

***

చాలా పెద్ద గది అది. మధ్యలో కళాత్మకంగా చేయించిన డబుల్ కాట్, గదికి మూడువైపులా వుడెన్ కప్‌బోర్డ్స్ ఉన్నాయి. గదికి ఎ.సి. కూడా ఉంది. ఓ మూల డ్రెస్సింగ్ టేబుల్.

అంతలో ఆమె దృష్టి గోడకు తగిలించి ఉన్న ఫోటోపై పడింది. లామినేట్ చేయించిన భార్యాభర్తల కలర్ ఫోటో అది.

ఫోటోను తదేకంగా చూస్తున్న ఆమెకు ఉన్నట్టుండి వచ్చింది ఆ ఆలోచన.

వెంటనే ఆమె ఒళ్ళు జలదరించింది ఓ క్షణం. ఆమె మనసు కీడు శంకించింది. వేగంగా వాకిలి వైపు నడవబోయి అక్కడ కనిపించిన దృశ్యం చూసి షాక్ తిన్నట్టు నిలబడిపోయింది.అతను ద్వారం వద్ద నిలబడి ఉన్నాడు. అతని కళ్ళు అగ్నిగోళాల్లా మండుతున్నాయి. అతని ముఖంలో అంతసేపూ కనిపించిన భయంలేదు యిప్పుడు. అందమైన అతని ముఖం భయంకరంగా కనిపిస్తుంది. మనిషి ఉన్మాదంతో ఊగిపోతున్నాడు.

అతని చేతిలో... ఐరన్ రాడ్

***

''వద్దు... దగ్గరికి రావద్దు... గో... గో... అవే.''

ఆమె గట్టిగా అరిచింది. అతను ఆగలేదు. అతను దగ్గరౌతున్న కొద్దీ అతని ముఖం మరింత వికృతంగా కనిపించ సాగింది.

అప్పుడు గుర్తుకు వచ్చింది ఆమెకు తన దగ్గర రివాల్వర్ ఉన్న విషయం. వెంటనే నైటీ సైడ్ పాకెట్ నుంచి రివాల్వర్ తీసి అతనివైపు గురిపెట్టింది.

అతను ఆమె మీదికి వేగంగా రాబోయాడు. అంతలోనే ఆమె చేతిలోని రివాల్వర్ పేలింది. కొన్ని క్షణాల తర్వాత మరోసారి పేలింది.

అతను ఎగిరి వెనక్కు పడ్డాడు.

ఆమె గట్టిగా అరుస్తూ మంచంపై కెక్కి మరోవైపు నుంచి దిగి బయటకు పరుగెత్తింది.

***

ఆటో దిగి పోలీస్ స్టేషన్‌లోకి అడుగుపెట్టింది రిషిత.

''కంగ్రాట్స్ రిషితా. తంతే బూరల బుట్టలో పడినట్లు ఆ సైకోకిల్లర్ ఉంటున్న ఇంటికే ఆశ్రయం కోసం వెళ్ళావు. లక్షరూపాయల క్యాష్ ప్రైజ్‌తో పాటు సి.ఐ. ప్రమోషనూ కొట్టేశావు'' అన్నాడు ఆమె తోటి ఎస్.ఐ. ప్రశాంత్ ఎదురొచ్చి.

''థాంక్యూ ప్రశాంత్. ఇప్పుడైతే నవ్వుతున్నాను గాని అతన్ని అంత దగ్గరగా, అంత భయంకరంగా చూసినప్పుడు నా ప్రైప్రాణం పైనేపోయింది. నేను ఓ పోలీస్ ఆఫీసర్‌నన్న విషయంగాని, నా దగ్గర రివాల్వర్ ఉన్నదన్న విషయం గాని నాకు కొన్ని క్షణాలదాకా గుర్తురాలేదు''

''అయితే అంత భయంలో కూడా గురి తప్పకుండా అతని చేతిమీదా, కాలిమీదా కాల్చావు. ఐ కంగ్రాచ్యులేట్ యు ఫర్ యువర్ షూటింగ్ ఎక్సలెన్స్. అతన్ని చంపడానికి నీకు మనసు రాలేదు కదూ?''

''అవును. అతన్ని తలచుకుంటే జాలి వేస్తుంది నాకు. అతను స్వహతాగా మంచివాడిలాగే ఉన్నాడు. పర్వర్షన్ వల్ల అలా అయ్యాడేమో. నా ఊహ నిజమైతే అతను మంచి నటుడై ఉండాలి. తను సైకోకిల్లర్ గురించి భయపడుతున్నట్లు, నన్ను సైకోకిల్లర్‌గా అనుమానిస్తున్నట్లు చాలా బాగా నటించాడు. నేనూ అతని నటన నిజమని నమ్మి అతనికి నాపై అనుమానం కలిగేలా మాట్లాడసాగాను. నా సంభాషణల్లో కావాలని సైకో ప్రస్తావన తెచ్చి అతన్ని భయపెట్టాలని చూశాను. అయితే ఫైనల్ రిటార్ట్ మాత్రం అతనే యిచ్చాడు. నేను ఏ మాత్రం ఊహించని రాటార్ట్ అది''

''అతను ఆ ఇంటి యజమాని కాదేమోనన్న అనుమానమే నీకు రాలేదా?''

''రాలేదు. చెప్పాగా అతను అంత బాగా నటించాడని. ఆ ఇంటి యజమానికోసం వచ్చిన ఫోన్‌కాల్‌ని కూడా అతను తనకు అనుకూలంగా వాడుకున్నాడు. ఆ సైకో 'స్త్రీ' అని, తన ఇంటివైపు నడచివెళ్ళడం తన స్నేహితుడు చూశాడని చెప్పి భయం నటించాడు. అంతేకాదు, తన స్నేహితుడు ఎస్.ఐకి ఫోన్ చేస్తే పోలీసులందరూ సి.ఎమ్. విజిట్ సందర్భంగా బందోబస్తు కోసం మదనపల్లె వెళ్ళారని చెప్పాడని నాతో అన్నాడు. నేను ఆ రోజు తిరుపతి వచ్చింది మరుసటి రోజు మదనపల్లె వెళ్ళడానికే కదా? అందువల్ల అతని ఆ మాటను కూడా నమ్మాను. బెడ్‌రూమ్‌లో భార్యాభర్తల ఫోటో ఒకటి కనిపించింది నాకు. అందులోని భర్త ఫోటో యితనిది కాదు. అప్పుడు వచ్చింది నాకు అనుమానం. అతని తెలివితేటల్ని కూడా నేను తక్కువ అంచనా వేశాను''

''అంత తెలివితేటలున్నవాడు నీ దగ్గర రివాల్వర్ ఉన్న విషయం ఎందుకు కనుక్కోలేకపోయాడు?''

''కనుక్కోవడానికి ప్రయత్నించాడు. నేను లేడీస్ సెంటిమెంట్‌తో దెబ్బ కొట్టాను. అసలే భయంతో వణికిపోతున్నాడు, నా దగ్గరున్న రివాల్వర్ చూస్తే గుండె ఆగి ఛస్తాడని దాన్ని అతనికి తెలియకుండా నేను ధరించిన దుస్తుల్లో దాచుకున్నాను. చివరికి ఆ చర్యే నా ప్రాణాలు కాపాడింది'' అంది.

*



## 'ఫాషన్' సినిమా చూసి ఏడ్చిన ప్రియాంక తండ్రి

ఇటీవల విడుదలైన 'ఫాషన్' సినిమాలో ప్రియాంక చోప్రా చిన్ని పట్నం నుండి ఇల్లు వదిలి ముంబాయి వచ్చి పెద్ద మోడల్‌గా మారే మేఘన అనే అమ్మాయి పాత్ర ధరించింది. ఇటీవల ఈ సినిమా ప్రదర్శనకుకు హాజరైన ఆమె తండ్రి అశోక్ చోప్రా సినిమా పూర్తికాగానే ఏడవటం మొదలు పెట్టాడట. ఎందుకని ప్రియాంకను అడిగితే, ''సినిమాలో మేఘన పాత్ర కూడా నాలాగే ఉంటుంది. నేను కూడా 'మిస్ వరల్డ్' కావటం కోసం జంషెడ్‌పూర్ నుండి ముంబయి వచ్చాను. అది ఆయన్ని బాగా కదిలించింది. ఆమె పడే కష్టాలలో ఆయన నా కష్టాల్ని చూసుకున్నారు,'' అని చెప్పింది. అయితే సినిమాలో మేఘన తండ్రి పాత్రకు ఆయనకూ మాత్రం చాలా తేడా ఉందంటోంది, ''మేఘన తండ్రిలా నా తండ్రి నన్నెప్పుడూ వారించలేదు. నా కలల్ని తిరస్కరించలేదు. నిజానికి నా కోసమే ఆయన జంషెడ్ పూర్ వదిలి ముంబయి మకాం మార్చారు''.